# 60. కోచెన్ గాట్ చోళనాయనారు

చోళ దేశంలో చంద్ర తీర్థముంది. చంద్రతీర్థములో ఒక చోట దట్టమైన పొద వుంది. ఆదట్టమైన పొద దగ్గర జంబూ వృక్షముంది. ఆజంబూ వృక్షము క్రింద శివలింగ ముంది. ప్రతిదినము ఒక తెల్ల ఏనుగు వచ్చి లింగము ముందు సాష్టాంగపడి అర్చించి వెళ్లేది. ఒక సాలీడు గూడ ఆ శివలింగమును పూజించేది. ప్రతిరోజూ ఆ లింగంపై ఎండు టాకులు పడుతుండుట చూచి ఆ ఆకులు పడకుండ సాలీడు శివలింగంపై తన గూడు ను అల్లింది.

మరుసటిరోజున పూజకు ఏనుగువచ్చి చూస్తే దానిమీద సాలీడు గూడు చూచిం ది. ఎవరో ఆ లింగంను అపవిత్రము చేశారని భావించి ఆ సాలీడు గూడును తీసివేసి అర్చించి వెళ్లి పోయింది. తర్వాత సాలీడు వచ్చి చూస్తే తన గూడు కన్పించలేదు. తన గూడు పోయినందుకు విచారించి తిరిగి తన గూడును శివునిమీద రక్షణకు అల్లింది. మరుసటి దినమున ఏనుగు తన గూడును పాడుచేయు చుండుట చూచి సాలీడు ఏనుగును కుట్టింది. ఏనుగు దాని విషంతో అక్కడి కక్కడే మరణించింది. సాలీడు గూడ ఏనుగు తొండం క్రింద పడి మరణించింది.

శివానుగ్రహమువలన సాలీడు చోళరాజు సుబాదేవన్ కు కుమారుడుగా జన్మిం చింది. సుబాదేవన్ అతని సతీమణి చిదంబరము వెళ్లి నటరాజస్వామిని తమకు సంత తికై ఒక కుమారునికై అర్థించారు. పరమశివుడు వారిని అనుగ్రహించాడు. అతని సతీ మణి కోమలవతి గర్భం ధరించింది. కుమారుని కనేవేళ అయింది. జ్యోతిష్కులు కొన్ని క్షణాల తర్వాత ఆమె కనినచో త్రిభువనముల నేలు పుత్రుడు జన్మిస్తాడని చెప్పారు. రాణి గారు - ఆమె పొట్టచుట్టూ గట్టిగా కట్టి తనను ఇంటిలోని చూరుకు తలక్రిందులుగా వ్రేలాడ తీయుడని ప్రార్థించింది. మంచివేళ అవగానే ఆమెను క్రిందికిదించి యధావిధిని పడుకోబెట్టారు. ఆమెపుత్రుని కన్నది.

పుత్రుడు కొంచెం ఎక్కువ సేపు తల్లి గర్భంలోనున్నందున అతని కళ్లు ఎఱ్ఱ బడ్డా యి. తల్లి తన కుమారుని చూచుకొని కొచెకన్నానో (ఎఱ్ఱకళ్లపుత్రుడు) అని అంటూ

ప్రాణం విడిచింది. యుక్తివయసు రాగానే చోళరాజు ఆ పుత్రునికి పట్టము గట్టి తను అరణ్యాలకు పోయి తీవ్రముగా తపస్సుచేసి శివ సాయుజ్యమందాడు.

కోచెన్ గాటు చోళుడు శైవమతవ్యాప్తికి ఇతోదికముగా కృషి చేశాడు. తిరుఅనైకాలో ఇది వరకు జంబూ వృక్షము క్రింద చక్కని దేవాలయమును కట్టి అందులో శివ లింగమును ప్రతిష్ట చేశాడు. చోళనాడులో ఎన్నో శివాలయాలను మందిరాలను తిల్లైలో 3000 బ్రాహ్మణులకు నిర్మించి యిచ్చాడు. చిదంబరంలో నిత్యార్చనకై కట్టు దిట్టమైన ఏర్పాటు చేశాడు. అంత్యమున శివసాయుజ్యమందినాడు.

పోయ్‌గయార్ తనరచనలలో కలవాజినారపత్తు లో కోచెన్‌గాట్ చోళనాయనారును పద్యాలలో శ్లాఘించాడు.

ఈయన చరితము కొంచెము శ్రీకాళహస్తి చరితమును పోలివుంది.